క్లుప్తంగా

మున్మురంగా ప్రచారం

సేవకుడిగా ఉంటా

పెబ్బేరు రూరల్: ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవకుడిగా ఉంటానని వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన వనపర్తి మండలంలోని కదుకుంట్ల, పెద్దగూడెం, చిమనగుంటపల్లి, అంకూర్, వెంకటాపురం, అచ్యుతాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

పేదల అభ్యున్నతికి

పాన్‌గల్: పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జూపల్లి తనయుడు జూపల్లి అరుణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు శాగాపూర్‌తండాలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బాలస్వామి, రాముయాదవ్, స్వామియాదవ్, బాలస్వామి, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ

పెబ్బేరు రూరల్: బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సూగూరు, కొత్తసూగూరు, అయ్యవారిపల్లి, రంగాపురంలో బీజేపీ మండల అధ్యక్షుడు భగవంతుయాదవ్ స్థానిక నాయకులతో కలిసి శనివారం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్రామరెడ్డి, మురళీధర్‌చారి, నాగరాజు యాదవ్, మొగిలి రఘు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు బీఆర్‌ఎస్ మెనిఫెస్టో

అమరచింత: గడప, గడపకు బీఆర్‌ఎస్ మెనిఫెస్టోతో పాటు ఇంటింటికీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్ అన్నారు. మండలంలోని ఈర్లదిన్నెలో మండలంలోని 13 గ్రామల బీఆర్‌ఎస్ నాయకులు, సర్పంచ్‌లు శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు.

సుపరిపాలన అందించడమే లక్ష్యం

వనపర్తి టౌన్: ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా సుపరిపాలన దిశగా లోతైన అధ్యయనంతో కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించిందని మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో గల నాగర్‌కర్నూల్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ పీవీ మోహన్, అసెంబ్లీ ఇన్‌చార్జ్, ఏఐసీసీ అబ్జర్వర్లు మంజుల, చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ సునీత ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, పట్టణ మాజీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సత్యశీలారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కల్వరాల, వీపనగండ్ల, పుల్గర్‌చర్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏపీఎం బిచ్చన్న తెలిపారు. కార్యక్రమంలో సీసీ బీరయ్య, వార్డు సభ్యులు నారాయణరెడ్డి, బుక్‌కీపర్లు బాలీశ్వరయ్య, ప్రసాద్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



గుమ్మడంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి: తొమ్మిదిన్నరేళ్లలో జిల్లా రూపురేఖలు మారిన విషయం నిజమైతే రెండో నెంబర్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. శనివారం వనపర్తి మండలంలోని గ్రామానికి చెందిన సుమారు 60 మంది కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి తన నివాసంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పాట విడుదల

రాష్ట్ర అవతరణ తర్వాత వనపర్తి జిల్లా, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులతో స్థానిక గాయకుడు శ్రీనివాస్‌గౌడ్ రూపొందించిన పాటను మంత్రి శనివారం తన నివాసంలో విడుదల చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి కేసీఆర్ పాలన చేశారన్నారు. 50 ఏళ్ల పాలనలో ఎప్పుడూ సాగునీళ్లు ఇవ్వలేదని, వలసలపాలవుతున్న ప్రజలు పట్టికోలేదని కాంగ్రెస్‌ను విమర్శించారు. సింగోటం నుంచి కాల్వ ద్వారా గోపల్‌దిన్నె రిజర్వాయర్ నీళ్లు వస్తే చివరి ఆయకట్టు ప్రాంతాలకు ఇబ్బంది ఉండదని కొల్లాపూర్ ఎమ్మెల్యేతో కలిసి సీఎం కేసీఆర్ తో పలుమార్లు చర్చించి రూ.150 కోట్లతో కాల్వ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.



ఖిల్లాఘనపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి తేజశ్విని

పెబ్బేరు రూరల్: గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగాంగా శనివారం ఆయన మండలంలోని పాతపల్లి, అయ్యవారిపల్లి, గుమ్మడం, తిప్పాయిపల్లి, గుమ్మడంతండా, యాపర్ల, బూడ్డిపాడు, ఈర్లదిన్నె, పెంచికలపాడు, జనుంపల్లి, రంగాపురం, బునాదిపురం, సూగూరు, పాత సూగూరు, గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 5 రాష్ట్రాల్లో అధికారం ఉన్నారని, అక్కడ అమలు చేయని పథకాలు ఇక్కడ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు గౌని కోదండరామిరెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వనం రాములు, గౌని బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారుకు ఓటేద్దాం.. అభివృద్ధిని కొనసాగిద్దాం

ఖిల్లాఘనపురం: వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కుమార్తెలు ప్రత్యూష, తేజశ్విని అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపాంచాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపారన్నారు. సాగునీళ్లు తీసుకు రావడంతో బీడు భూముల్లోను పచ్చటి పంటలు పండుతున్నాయన్నారు. రైతులు బాగుకోసం రైతు బంధు, బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లతో అండగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే పేదలకు రూ.400 కే గ్యాస్ సిలిండర్, రూ.2,016 ఇస్తున్న పింఛన్ రూ.5 వేలకు పెంచుతారని తెలపారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, నాయకులు విక్రం, సత్యం, రాంచంద్రి, కృష్ణయ్యగౌడు, రవీందర్‌రెడ్డి, బుచ్చిబాబుగౌడు, రామన్‌గౌడు, శరత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఓటరుకు పోల్ స్లిప్ అందాలి



వీపనగండ్లలో ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓలు

పాన్‌గల్: అర్హులైన ప్రతి ఓటరుకు పోల్ స్లిప్ అందించాలని తహసీల్దార్ రాంబాయి బీఎల్‌ఓలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో పోల్ స్లిప్‌ల పంపిణీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా వచ్చిన పోల్ స్లిప్‌లను ఆయా ఓటర్లకు తప్పక అందించాలన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే బీఎల్‌ఓలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల వారీగా పంపిణీపై పర్యవేక్షణ చేస్తూ అందరికి అందించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మహేష్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనువుగా బీఎల్‌ఓలు ఓటర్ స్లిప్‌లను శనివారం పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 5 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 3,714 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు సుగుణబాయి, సువర్ణ, మహేశ్వరి, ఎల్లమ్మ, కమల తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో ఓటర్లకు పోల్ స్లిప్‌లను అందిస్తున్న తహసీల్దార్ రాంబాయి

ఉపాధి కల్పనకు కృషి

కొల్లాపూర్: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదరిస్తే నియోజక వర్గంలోని యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలు, తండాలకు చెందిన నాయకులు పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎల్లేని సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే వంద పరిశ్రమలు నెలకొల్పేలా పాటుపడుతానన్నారు. అదేవిధంగా పట్టణంలో సుధాకర్‌రావు సతీమణి ఎల్లేని భారతి ఇంటింటి ప్రచారం చేశారు. పలు వార్డుల్లో ప్రజలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్‌రావు

పాన్‌గల్: నియోజకవర్గ అభివృద్ధి కోసం బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఎల్లేని సుధాకర్‌రావు కోరారు. మండలంలోని కేతేపల్లిలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. యువత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రోజారమణి, అన్వేష్, రమేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీకమాసం పూజలు



ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలో భక్తులు కార్తీకమాసం పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీకమాసంలో మొదటి శనివారం కావడంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకొని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శివాలయం, కోదండరామస్వామి ఆలయం, అభయాంజనేయస్వామి దర్శించుకున్నారు. ఆలయాల ముందు, కృష్ణానది దగ్గర కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

బీసీ గురుకుల విద్యార్థుల ఆందోళన



దేవరకద్ర: మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం ఆందోళన చేశారు. నీటి సమస్యతో సతమతమవుతున్నా పట్టించుకోవడం లేదని విద్యార్థులు పాఠశాల బయట బైఠాయించి ధర్నాకు దిగారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని నినాదాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమరేష్ ఇతర అధికారులు అక్కడికి వచ్చి ఆందోళనను విరమించాలని విద్యార్థులకు నచ్చచెప్పారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, ఇతర సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం



పాతపల్లిలో ప్రచారం చేస్తున్న వాకిటి శ్రీహరి

మక్తల్: నియోజకవర్గ ప్రజలందరూ తనను మక్తల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని, వారికి సేవ చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం పట్టణంలో ఊట్కూర్‌కు చెందిన దళిత సంఘం నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఊట్కూర్ మండలంలోని పాతపల్లోల్ల వాకిటి శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపల్లి, కొత్తపల్లి గ్రామాలకు రోడ్డు వేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి నేటి వరకు ఉందని తెలిపారు. అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలో శ్రీహరి సతీమణి వాకిటి లలిత ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నారాయణపేట జెడ్పీ చైర్మన్ వనజమ్మ, సీతాదయాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలక్రిష్టారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, సిదార్థరెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..

దళిత హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

అమరచింత: దళిత హక్కుల సాధన కోసం డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ తెలిపారు. పట్టణంలో దేశ వ్యాప్తంగా దళితుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోయే విధంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ,గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలలో అడ్మిషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్‌కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. హక్కుల సాధన కోసం నిర్వహించే కార్యక్రమంలో దళితులందరూ పాల్గొని సేకరించిన కోటి సంతకాల పత్రాలను రాష్ట్రపతికి అందించేందుకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌ఈ శ్యాంసుందర్, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

పాన్‌గల్: జిల్లాలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం కేతేపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాలు, కొత్త రేషన్‌కార్డులు, 57 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్లు వంటి సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరణి లోపాలను సరిదిద్ది నూతన పాసుపుస్తకాలు పట్టాదారులకు ఇవ్వాలన్నారు. గ్రామంలోని బీసీ కాలనీలో నీటి వసతి కల్పించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, సీపీఐ నాయకులు కుర్మయ్య, లక్ష్మీనారాయణ, పెద్ద హన్మంతు, కాకంకాశన్న, చిన్ననారాయణ తదితరులు పాల్గొన్నారు.



చోరీకి గురైన ఫ్యూజ్‌లను చూపుతున్న రైతు

ఫ్యూజ్‌లు, వైర్లు చోరీ

కొత్తకోట రూరల్: పట్టణ శివారులోని వడ్డెవాట రోడ్డులో గల భీమా కాల్వలో కొందరు రైతులు మోటార్లను ఏర్పాటు చేసుకుని వ్యవసాయం చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లు, ఫ్యూజ్‌లు ఎత్తుకెళ్లారు. శనివారం తెల్లవారుజామున మోటార్లు పెట్టేందుకు వెళ్లిన రైతులకు విద్యుత్ వైర్లు, ఫ్యూజ్‌లు కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. పంటలు చేతికి రావడంతో మోటార్లు పని చేయకపోవడంతో పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ మోటార్లు, వైర్లు, ఫ్యూజ్‌లు దొంగతనం జరిగిందని, అప్పుడు ఒకరిద్దరు రైతులకు సంబంధించినవి మాత్రమే పోయాయని, ఇప్పుడు ఏకంగా 10 మంది వరకు రైతుల మోటార్లకు సంబంధించిన సామగ్రి చోరీకి గురికావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

పాన్‌గల్: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా మండల ప్రజలు సహకరించాలని ఎస్ వేణు కోరారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించినా, వారి చర్యలపై అనుమానాలు వచ్చినా వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ పోలీసులకు సహకరించాలన్నారు.అన్నారంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఐదు మంది యువకులు మద్యం సేవించి రోడ్డుపై ఇతరులకు విఘాతం కలిగించిన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అభ్యర్థులతో అధికారుల సమీక్ష

దేవరకద్ర: శాసనసభ ఎన్నికలలో భాగంగా శనివారం అసెంబ్లీ నియోజవర్గానికి సంబంధించి ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా, కలెక్టర్ రవి నాయక్ ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. వీవీప్యాట్, ఈవీఎమ్‌లను పోలింగ్ స్టేషన్‌ల వారిగా కేటాయించి వాటి నంబర్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులతో మాట్లాడారు. వారికి అన్ని విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి నటరాజ్, అసిస్టెంట్ ఆర్‌ఓలు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ధరూరు: ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలో మద్యంతో పాటు వాటిని తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ గోపాల్ తెలిపారు. శుక్రవారం రాత్రి డీటీఎఫ్ గద్వాల పోలీసుల బృందం చిన్న చింతరేవుల వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. వారితో 51.84 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మన్న, ఉప్పేరు గ్రామానికి చెందిన ముష్టి లక్ష్మన్న, గార్లపాడు శ్రీనులను అదుపులోకి తీసుకున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

కొల్లాపూర్/పాన్‌గల్: బీఆర్‌ఎస్ పార్టీ ద్వారానే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆపార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కొల్లాపూర్‌లో హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షఫీఉల్లా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫిరోజ్, బీసీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణప్రసాద్‌తో పాటు పలువురు, పాన్‌గల్ మండలం శాగాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ సింగన్నయాదవ్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, సుధాకర్‌తో పాటు పలువురు, కొల్లాపూర్ పట్టణానికి చెందిన యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేశా. ప్రజలు దీన్ని గుర్తించారు. అందుకే బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలబడుతున్నారు అని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఒక్కసారి పదవి కోల్పోయేసరికి దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. మళ్లీ ఎలాగైనా సరే పదవి దక్కించుకోవాలని రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారన్నారు. ఈకార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కురువ విజయ్, రంగినేని అభిలాష్‌రావు, కాటగౌని తిరుపతమ్మ ధరాసింగ్, సర్పంచ్ మౌనికయాదవ్, తిరుపతియాదవ్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం..

కోడేరు: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీ నుంచి 25మంది నాయకులు వారి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో గడ్డం నర్సింహ, రాముడు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని నక్కలపల్లి, గంట్రావుపల్లి, జొన్నలబొగుడ, కల్వకోలు గ్రామాల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థే సీఎం

అమరచింత: బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని కర్ణాటక రాష్ట్ర కోలార్ బీజేపీ ఎంపీ మునిస్వామి అన్నారు. మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలేంధర్‌రెడ్డితో కలిసి మండలంలోని కొత్తతండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పలువురు గిరిజనులను బీజేపీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ప్రపంచ దేశాలతో సమానంగా అభివృద్ధిలో ముందుకు సాగడమే కాకుండా దేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత పీఎం నరేంద్ర మోదీకి దక్కిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్యామ భాస్కర్, మేర్వరాజు, అశోక్, నారాయణ, వెంకటేశ్వర్లు, దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి, నరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: సబ్బండ వర్గాల అభ్యున్నతి ఒక్క బీజేపీకే సాధ్యమని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈటల రాజేందర్ సీఎం అవుతారని కోలార్ ఎంపీ మునిస్వామి అన్నారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్తల్ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్, బీజేపీ ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు అశ్విన్‌కుమార్, మేర్వరాజు, అశోక్‌జీ, రేచింతలశ్రీను, రాజు, నాగేందర్‌రెడ్డి, శేషు, రఘు, రవిఉన్నారు.

కంకణం కట్టు.. ఓట్లు పట్టు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కర్ణాటక రాష్ట్రం కోలార్ బీజేపీ ఎంపీ మునిస్వామి మక్తల్ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి చేతికి కంకణం కట్టి ఓట్లు బాగా రాబట్టాలని సూచించారు.

నర్వ: మండలంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి సతీమణి పద్మజారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, హన్మంతురెడ్డి, గంగాధర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమరచింత తండాలో ప్రచారం నిర్వహిస్తున్న జలంధర్‌రెడ్డి